సంపుటి :04 | సంచిక :90 | పేజీలు :06 | www.aksharadarbar.com

# అక్షర దర్బార్

Voice of the People

శనివారం 9, మే 2026

వెల ₹5

## ఆలయం కట్టే వరకు బీజేపీ నిద్రపోదు

- ఆ పార్టీ శాసనసభా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- మట్టికోట ధర్మాగ్రహ దీక్షకు హాజరైన ఏలేటి



02



నడికూడ మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజ వనరులను దోచుకుంటూ ఇసుక మాఫియా రాత్రివేళల్లో భారీగా ఇసుక తరలింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని చర్లపల్లి, వారికోల్, నార్లపూర్ గ్రామాల పరిసర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. రాత్రి అయితే చాలు ట్రాక్టర్ల మోతతో గ్రామాలు మేల్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇసుక తరలిస్తున్న అనేక ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాలు జరిగినా గుర్తించకుండా తప్పించుకునేందుకు యజమానులు ఇలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

– అక్షరదర్బార్, పరకాల

# జోరుగా ఇసుక దందా

### రాత్రి అయితే చాలు నడికూడలో ట్రాక్టర్ల మోత..

- నెంబర్ ప్లేట్లు లేకుండా దూసుకెళ్తున్న వాహనాలు
- అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారని ప్రజల ఆగ్రహం



02




# జనగణనే దేశాభివృద్ధికి పునాది

- జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ
- ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

03



# పంట కొనే నాథుడే లేడు

- వారం పదిరోజులైనా కల్లాల నుంచి కదలని పంట
- మాజీ మంత్రి ఎర్రబెల్లితో గోడు వెళ్లబోసుకున్న రైతు

03



# నిబద్ధతతో పనిచేయాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: ఉద్యోగంలో స్థాయి పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి పొందిన 25 మంది అధికారులు శుక్రవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఎస్ఐలు భుజాలపై నక్షత్ర చిన్నహాలను అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో వినడం, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

# డీఆర్ఓగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

అక్షరదర్బార్, హనుమకొండ: కరీంనగర్ జిల్లా హౌసింగ్ శాఖలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్‌ను హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం హనుమకొండ కలెక్టరేట్‌లో ఆయన డీఆర్ఓగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లా అభివృద్ధి, పరిపాలనలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.



# జోరుగా ఇసుక దందా..

- రాత్రి అయితే చాలు నడికూడలో ట్రాక్టర్ల మోత..
- నెంబర్ ప్లేట్లు లేకుండా దూసుకెళ్తున్న వాహనాలు
- అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారని ప్రజల ఆగ్రహం



అక్షరదర్బార్, పరకాల : నడికూడ మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహజ వనరులను దోచుకుంటూ ఇసుక మాఫియా రాత్రివేళల్లో భారీగా ఇసుక తరలింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మండలంలోని చర్లపల్లి, వారికోల్, నార్లపూర్ గ్రామాల పరిసర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం. రాత్రి అయితే చాలు ట్రాక్టర్ల మోతతో గ్రామాలు మేల్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇసుక తరలిస్తున్న అనేక ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాలు జరిగినా గుర్తించకుండా తప్పించుకునేందుకు యజమానులు ఇలా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

**భయాందోళనలో గ్రామస్తులు**

అతివేగంగా ట్రాక్టర్లు దూసుకెళ్తుండటంతో రాత్రివేళల్లో బయటకు రావాలంటే భయపడాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. కొంతమంది డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నడికూడ నుంచి తరలిస్తున్న ఇసుకను పరకాల, కమలాపూర్, మొగుళ్లపల్లి, హనుమకొండ, శాయంపేట తదితర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. భారీగా అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ రవాణా సాగుతున్నా రెవెన్యూ, పోలీస్ శాఖలు ఎందుకు నిఘా పెట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా వెంటనే చర్యలు తీసుకుని ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆలయం కట్టే వరకు బీజేపీ నిద్రపోదు

- ఆ పార్టీ శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- మట్టికోట ధర్మాగ్రహ దీక్షకు హాజరైన ఏలేటి



అక్షరదర్బార్, ఖానాపురం: ఖానాపురం మండలం అశోక్ నగర్ లో అభివృద్ధి పేర ప్రసిద్ధి ధ్వంసం చేసిన మహాశివుని ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆలయ నిర్మాణం పూర్తి చేయించే వరకు బీజేపీ పార్టీ ఉద్యమం ఆగదని బీజేపీ శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనపురం మండలంలోని అశోక్ నగర్ లో ఇటీవల.కూల్చివేసిన మట్టి కోట పురాతన శివాలయ పునర్నిర్మాణం కోసం బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమానికి బీజేపీ శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు అనంతరం దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూ:
"కాకతీయుల కాలం నాటి 700 ఏళ్ల మట్టి కోట మహాశివుని ఆలయాన్ని కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ ద్రోహ, మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. హిందూ ఆలయాలను కూల్చి నేలమట్టం చేస్తూ, శిథిలావస్థలో ఉన్న నిజాం కట్టడాలకు మాత్రం కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం, దేవాదాయ భూములను వక్ఫ్ బోర్డుకు కట్టబెడుతూ, ప్రభుత్వ భూములను కూడా వక్ఫ్ భూములుగా రికార్డుల్లో మార్చే కుట్ర చేస్తోందన్నారు. గారడి మాటలతో హిందువులను వంచించే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం క్షమించదన్నారు. మోదీ సభ అనంతరం యధావిధిగా మా పోరాటం రెట్టింపు అవుతుందన్నారు. స్థానిక నాయకులు మౌనం వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ తక్షణమే కళ్లు తెరచి ఆలయాన్ని కూల్చిన కాంట్రాక్టర్, జేసీబీ డ్రైవర్‌తో పాటు వెనకుండి నడిపించిన అధికారులపై క్రిమినల్ కేసు పెట్టి, 14 ఎకరాల దేవాలయ మాన్యం భూమిని దేవాదాయ శాఖకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి ఉద్యమంగా మార్చి, హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచుతామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహారాములు,
జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్, రేసు శ్రీనివాస్, బీజేపీ కార్యదర్శి రాధాకృష్ణ, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్ , వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ సెంటర్ ప్రారంభం



అక్షరదర్బార్, ములుగు: ములుగు మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్మన్ ఆర్గనైజేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన రెజ్లింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, డీఎఫ్ ఓ వికాస్ మీనాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల ప్రతిభను పరిశీలించిన మంత్రి వారి క్రమశిక్షణ, పట్టుదల శిక్షణను అభినందించారు. భవిష్యత్తులో ములుగు జిల్లా నుండి ఒలింపిక్ స్థాయికి ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడాకారులు సాధించిన విజయాలపై కోచ్ ని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండే 'ప్రత్యేక విద్య వారోత్సవాలు'

- కలెక్టర్ స్నేహ శబరీష్
- మే 11 నుండి 17 వరకు జిల్లావ్యాప్తంగా విద్యా సంబరాలు
- ప్రతి రోజూ వినూత్న కార్యక్రమాలతో పకడ్బందీ షెడ్యూల్

అక్షర దర్బార్, మహబూబాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లాలో మే 11 నుండి 17 వరకు ప్రత్యేక విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. మొదటి రోజు పాఠశాలల్లో వసతుల ప్రారంభోత్సవాలు, రెండో రోజు పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు రెమెడియల్ క్యాంపులు, మూడో రోజు సర్పంచులతో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే నాలుగో రోజు 'బడిబాట', ఐదో రోజు గ్రంథాలయ దినోత్సవం, ఆరో రోజు సాంస్కృతిక ప్రదర్శనలు, చివరి రోజు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాల అందజేత ఉంటుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు నూతన సాంకేతికతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.



## ముదిరాజ్ పెద్దలపై అనుచిత వ్యాఖ్యలు

- నిందితులపై పోలీసులకు ఫిర్యాదు
- బండ ప్రకాశ్‌ను విమర్శిస్తే ఊరుకోం
- ముదిరాజ్ మహాసభ హెచ్చరిక

అక్షర దర్బార్, చిట్యాల: ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, సామాజిక వర్గ పెద్దలైన ఈటల రాజేందర్, వాకాటి శ్రీహరిలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు జోరిక సదయ్య నేతృత్వంలో శుక్రవారం నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు అందజేశారు. బండ ప్రకాష్ ముదిరాజుల ఆత్మగౌరవ భవనాల కోసం కోట్లాది రూపాయల నిధులు, భూములను మంజూరు చేయించారని, అలాంటి వ్యక్తిని స్వార్థం కోసం విమర్శించడం తగదని నాయకులు మండిపడ్డారు. తక్షణమే నిందితులు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ముదిరాజులంతా ఏకమై బుద్ధి చెబుతారని డిమాండ్ చేశారు.

## కూల్చివేసిన శివాలయాన్ని వెంటనే పునర్నిర్మించాలి

- రాణా ప్రతాప్ రెడ్డి
- ఖానాపురంలో 'ధర్మాగ్రహ దీక్ష' చేపట్టిన బీజేపీ నేత

అక్షర దర్బార్, ఖానాపురం: అశోక్ నగర్‌లో కూల్చివేసిన కాకతీయుల నాటి పురాతన శివాలయాన్ని వెంటనే ప్రభుత్వం పునర్నిర్మించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ శ్రేణులు, గ్రామస్థులతో కలిసి ఆయన 'ధర్మాగ్రహ దీక్ష' చేపట్టి, ఆలయ ప్రాంగణంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. 700 ఏళ్ల చరిత్ర కలిగిన మట్టి కోట శివాలయాన్ని కూల్చడం హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శించారు. నిధులు విడుదల చేసి ఆలయ పునర్నిర్మాణం చేపట్టే వరకు తన పోరాటం ఆగదని, నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.



# జనగణనే దేశాభివృద్ధికి పునాది

- జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ
- ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

అక్షరదర్బార్, వరంగల్: దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు ఖచ్చితమైన జనగణన అత్యంత కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. జనగణన–2027లో భాగంగా నిర్వహించనున్న 'హౌస్ లిస్టింగ్' ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం వివరాలు ప్రభుత్వానికి చేరినప్పుడే విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సరైన వనరుల పంపిణీ సాధ్యమవుతుందన్నారు. "జనగణనలో ప్రజలు ఇచ్చే వాస్తవ సమాచారం ఆధారంగానే భవిష్యత్తు మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుంది. ప్రతి పౌరుడు ఈ దేశ నిర్మాణ ప్రక్రియలో భాగస్వామి కావాలి," అని ఆయన పిలుపునిచ్చారు.




### సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని వినియోగించుకోండి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఈసారి ఆన్‌లైన్ ద్వారా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మే 10వ తేదీ వరకు మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ నమోదు తర్వాత వచ్చే యూనిక్ ఐడీని ఎన్యుమరేటర్లకు చూపిస్తే సరిపోతుంది. ప్రజలు ఎటువంటి అపోహలు లేకుండా ఎన్యుమరేటర్లకు సహకరించాలని ఆమె కోరారు. వరంగల్ ఎంజీఎం జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ములుగు రోడ్ జంక్షన్ మీదుగా హనుమకొండ వెయ్యిస్తంభాల గుడి వరకు కొనసాగింది. జనగణన ప్రాముఖ్యతను చాటిచెప్పే ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. ములుగు రోడ్ జంక్షన్ వద్ద భారీ మానవహారం ఏర్పాటు చేసి, దేశాభివృద్ధిలో భాగస్వాములవుతామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం తమ ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకుంటూ జనగణనపై అవగాహన కల్పించారు.

# పంట కొనే నాథుడే లేడు

- వారం పదిరోజులైనా కల్లాల నుంచి కదలని పంట
- మాజీ మంత్రి ఎర్రబెల్లితో గోడు వెళ్లబోసుకున్న రైతులు

అక్షరదర్బార్, నెక్కొండ: ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల దుస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతుంది. బస్తా మాదే.. హమాలి ఖర్చు మాదే.. లారీ కిరాయి మాదే.. అయినా మా పంట కొనే నాథుడే లేడని రైతన్నలు రోడ్లపై బాహాటంగా చెప్పడం రైతుల సమస్య తీవ్రతను తెలుపుతోంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాధిరెడ్డిపల్లిలోని గోదామును మాజీ మంత్రి దయాకర్ రావు శుక్రవారం పరిశీలించారు. ఈ తరుణంలో ఫణికర గ్రామం దగ్గర రైతులు మాజీ మంత్రి దయాకర్‌కు తమ గోడును వెళ్లబోసుకున్నారు. రోడ్లపై కిలోమీటర్ల కొద్దీ పదుల సంఖ్యలో వాహనాలు రోజుల తరబడి నిరీక్షిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. బస్తాల కొరత, ట్రాన్స్ పోర్ట్ సదుపాయం లేమి రైతులను ఆర్థికంగా ఇబ్బందుల పాలు చేస్తోందన్నారు. వారాల తరబడి పడిగాపులు



కాస్తున్నామని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేకపోవడం దారుణం అన్నారు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని దుయ్యబట్టారు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2400 ఉంటే రూ.1600–1800 కే అమ్ముకుని రైతులు మోసపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి మక్కలు కొనుగోలు వేగవంతం చేసి రైతులని ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు థామస్ మృతికి మొలుగూరి నివాళి

అక్షర దర్బార్, పరకాల: పరకాల సి.ఎస్.ఐ మిషన్ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎస్.జె. థామస్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. థామస్ ఐదు దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన క్రమశిక్షణ గల ఉపాధ్యాయుడని, ఆయన మరణం విద్యారంగానికి తీరని లోటని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఆకాశవాణి 90 వసంతాల వేడుక

- హనుమకొండలో వాక్‌థాన్

అక్షర దర్బార్, హనుమకొండ: ఆకాశవాణి వరంగల్ కేంద్రం 90 ఏళ్ల వేడుకల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వాక్‌థాన్ విజయవంతమైంది. ఆకాశవాణి ప్రాంగణం నుండి కాకతీయ యూనివర్సిటీ వరకు సాగిన ఈ ర్యాలీని





ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సహ సంచాలకులు డాక్టర్ ఆర్. ఉమారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆకాశవాణి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు సమర్థవంతమైన సమాచారాన్ని అందిస్తోందని కొనియాడారు. జూన్ 8 వరకు శ్రోతల కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని స్టేషన్ ఇన్‌చార్జ్ ఇల్లందుల రవికుమార్ తెలిపారు.

# ప్రజా పోరాట కెరటం కామ్రేడ్ ఓంకార్

- కన్నం వెంకన్న
- 12న జరగనున్న శతజయంతి ముగింపు సభను విజయవంతం చేయాలి



అక్షర దర్బార్, నెక్కొండ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం నెక్కొండలో సభకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి చట్టసభలను ప్రజా పోరాట వేదికలుగా మార్చిన గొప్ప నాయకుడు ఓంకార్ అని కొనియాడారు. ఈ నెల 12న నర్సంపేటలో జరిగే ముగింపు సభకు అశేష ప్రజానీకం కదలిరావాలని కోరారు. కార్యక్రమంలో గాజుల వెంకటయ్య, జన్ను రమేష్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో నూతన జంటలకు సోదా ఆశీర్వాదం

అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన పలు వివాహ మహోత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సోదా రామకృష్ణ పాల్గొన్నారు. పట్టణంలోని పరకాల కన్వెన్షన్ హాల్, జీఎంఆర్ ఫంక్షన్ హాల్ మరియు ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగిన వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్, నాయకులు ఏకు రాజు, మునిగంటి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## శాయంపేట పీఏసీఎస్ చైర్మన్‌గా కుసుమ శరత్ బాబు

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ గా కుసుమ శరత్ బాబు మరియు పాలకవర్గం సభ్యులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది డిసెంబర్ లో ప్రభుత్వం 91 సంఘాల పాలకవర్గాలను రద్దుచేసి పర్సన్ ఇన్చార్జిలను నియమించారు.దీనిపై స్పందించిన హైకోర్టు ఆ రద్దును కొట్టివేస్తూ పాత పాలకవర్గాలనే కొనసాగించాలని తీర్పునిచ్చింది.కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ డీసీఓలకు ఉత్తర్వులు జారీ చేయడంతో శాయంపేట పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ గా కుసుమ శరత్ బాబు, వైస్ చైర్మన్ గా దూదిపాల తిరుపతి రెడ్డి మరియు డైరెక్టర్లు ఎలమంచి జయపాల్ రెడ్డి, కందగట్ల ప్రకాష్, గంట విజయ, తోట శ్రీనివాస్, బూర రమేష్, మంద మల్లయ్య, దైనంపల్లి వసంత తో పాటు మిగతావారు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ రాజమోహన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చిట్యాల పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతికుమార్ రెడ్డి




అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల సింగిల్ విండో (పీఏసీఎస్) చైర్మన్‌గా కుంభం క్రాంతికుమార్ రెడ్డి తన పాలకవర్గంతో కలిసి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం గతంలో పాలకవర్గాన్ని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయంపై కోర్టు స్టే ఇవ్వడంతో వారు తిరిగి పదవుల్లో చేరారు. బాధ్యతలు స్వీకరించిన వారిలో వైస్ చైర్మన్ ఏర్కొండ గణపతితో పాటు డైరెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మరికొన్ని రోజులు రైతులకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు.

## పశువుల వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భకోశ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న 75 శాతం రాయితీ గడ్డి గింజలు, మినరల్ మిక్స్చర్ పౌడర్‌ను రైతులకు అందజేశారు. పాడి రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జంపయ్య, పశువైద్య అధికారులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ సుజాత కుటుంబానికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ



అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కానుగుల సుజాత మృతి పట్ల పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం వారి నివాసానికి వెళ్లి సుజాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుజాత గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి సేవాభావంతో పనిచేశారని ఆయన కొనియాడారు.



## గ్రామంలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు తహశీల్దార్ రాణిని కోరారు. శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాల తనిఖీకి వచ్చిన ఆమెను కలిసి గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు విన్నవించారు. గ్రామంలో సాగు అధికంగా ఉన్నందున, కొనుగోలు కేంద్రం లేక దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్, రైతులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మోదీ సభను విజయవంతం చేద్దాం


- బీజేపీ నేతల పిలుపు



అక్షర దర్బార్, శాయంపేట: ఈనెల 10న సికింద్రాబాద్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు శాయంపేట మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని బీజేపీ నాయకుడు లాడే శివ కోరారు. దేశాభివృద్ధికి మోదీ నాయకత్వం ఎంతో అవసరమని, తెలంగాణలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను ఈ సభ ద్వారా చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ నుండి కార్యకర్తలు, యువకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన విజయపాల్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుకు చెందిన నల్లెల్ల రాజు కుమారుడు వంశీ–సుప్రియల వివాహ వేడుకలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు, రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలిస్తే యజమానులదే బాధ్యత

- ఎస్సై సతీష్

అక్షర దర్బార్, చిట్యాల: మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. జడలపేట శివారులో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మైనర్ డ్రైవింగ్ వల్ల ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటనపై ఆయన స్పందించారు. ప్రమాదానికి కారణమైన మైనర్‌తో పాటు, అతనికి వాహనం ఇచ్చిన యజమాని కొమిరె శ్రీనివాస్‌పై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, యజమానులు అజాగ్రత్త వహిస్తే వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.

## శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వై. సుధాకర్ రెడ్డి



అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టరగా వై. సుధాకర్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సిఐ సుల్తానాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుధాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

---



పరకాల పీఏసీఎస్ చైర్మన్ నాగయ్య

## తిరిగి బాధ్యతలు చేపట్టిన పరకాల, మాదారం పీఏసీఎస్ పాలకవర్గాలు

- హైకోర్టు ఆదేశాలతో పునర్నియామకం

అక్షరదర్బార్, పరకాల: తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు పరకాల, మాదారం సింగిల్ విండో (పీఏసీఎస్) పాలకవర్గాలు శుక్రవారం తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టాయి. పరకాల పీఏసీఎస్ చైర్మన్‌గా గుండెబోయిన నాగయ్య, వైస్ చైర్మన్‌గా చందుపట్ల రాజేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగా, మాదారం చైర్మన్‌గా నల్లెల్ల లింగమూర్తి మరోసారి పీఠాన్ని అధిరోహించారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ఈ పాలకవర్గాలను రద్దు చేయగా, చైర్మన్లు కోర్టును ఆశ్రయించడంతో పాత కమిటీలనే కొనసాగించాలని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లేల లింగమూర్తి

---

## మృతుని కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సాయం

అక్షర దర్బార్, శాయంపేట: పత్తిపాక గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యుడు కందగట్ల నరహరి ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి పద్మశాలి పరపతి సంఘం తరపున ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సంఘం అధ్యక్షుడు కందగట్ల పరమాత్మ సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు ఈ నగదును అందజేసి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రమేష్, ప్రవీణ్ కుమార్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# శివాలయం నిర్మించే వరకు కాంగ్రెస్ మెడలు వంచుతాం

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- ఖానాపురంలో రాణా ప్రతాప్ రెడ్డి 'ధర్మాగ్రహ దీక్ష'కు బీజేపీ శాసనసభా పక్షనేత సంఘీభావం
- పురాతన ఆలయాన్ని కూల్చడం ప్రభుత్వ హిందూ ద్రోహానికి పరాకాష్ట అని విమర్శ



అక్షర దర్బార్, చిట్యాల: ఖానాపురం మండలం అశోక్ నగర్‌లో అభివృద్ధి పేరిట ధ్వంసం చేసిన పురాతన శివాలయాన్ని పునర్నిర్మించే వరకు బీజేపీ పోరాటం ఆగదని ఆ పార్టీ శాసనసభా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖానాపురంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'ధర్మాగ్రహ దీక్ష'కు ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం దీక్షా నిమగ్నులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 700 ఏళ్ల చరిత్ర కలిగిన కాకతీయుల కాలం నాటి మట్టి కోట శివాలయాన్ని కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆలయాన్ని కూల్చిన కాంట్రాక్టర్, జేసీబీ డ్రైవర్‌తో పాటు బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 14 ఎకరాల దేవాలయ మాన్యం భూమిని వెంటనే దేవాదాయ శాఖకు అప్పగించాలని కోరారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి హైదరాబాద్‌లో ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

# బాల్య వివాహాలు సామాజిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు

- మంత్రి సీతక్క
- జిల్లా కలెక్టరేట్‌లో బాలల హక్కుల గోడపత్రికల ఆవిష్కరణ



అక్షర దర్బార్, ములుగు: సమాజం సాంకేతికతతో వేగంగా అభివృద్ధి చెందుతున్నా, ఇంకా బాల్య వివాహాలు జరగడం సామాజిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు వంటిదని రాష్ట్ర మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన గోడపత్రికలు, కరపత్రాలను కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆడపిల్లల ఉన్నత చదువులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని, చట్టాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అధికారులు ఓంకార్, ప్రేమలత పాల్గొన్నారు.

---

# జనగణనతోనే దేశాభివృద్ధి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- మే 11 నుండి జూన్ 9 వరకు జనగణన ప్రక్రియ
- ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని పిలుపు

అక్షర దర్బార్, మహబూబాబాద్: జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సేకరించిన సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. జనగణన ప్రక్రియ ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి ఒక నెంబర్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ సామాజిక, ఆర్థిక వివరాలను ఎలాంటి భయం లేకుండా అందించాలని, ఈ సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుందని ఆమె హామీ ఇచ్చారు. స్వీయ గణన పూర్తి చేసుకున్న వారు అధికారులు వచ్చినప్పుడు ఆ ఐడీ నెంబర్ అందించాలని, అవసరమైతే వివరాల్లో మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1855 ను లేదా క్విక్ రెస్పాన్స్ టీంను సంప్రదించాలని సూచించారు. "మన సమాచారం – మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.



---

## పొరపాట్లు లేకుండా 'జనగణన'ను పూర్తి చేయాలి

- డీసీఓ భారతి హోళీకేరి
- డేటా ఖచ్చితత్వమే దేశ ప్రణాళికలకు ఆధారం
- సెన్సస్–2027 నిర్వహణపై రాష్ట్రస్థాయి సమీక్ష

అక్షర దర్బార్, మహబూబాబాద్: రాష్ట్రంలో సెన్సస్–2027 కార్యక్రమాన్ని ఎటువంటి పొరపాట్లు లేకుండా, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ (డీసీఓ) భారతి హోళీకేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ.. జనగణన వివరాలు దేశ భవిష్యత్ ప్రణాళికలకు దిక్సూచి వంటివన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు సమగ్ర శిక్షణ అందించాలని, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో జనగణన ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయని, అన్ని శాఖల సమన్వయంతో డేటా ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.